ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 23.09.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణలోని జూరాల ప్రాజెక్టుకు నీటిని విడుదల చేయాలన్న తెలంగాణ మంత్రుల విజ్ఞప్తి మేరకు కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రాష్ట్రానికి నీరందించడానికి ఈరోజు అంగీకారం తెలిపారు.
2. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మారేళ్లపాడులో సుమారు 610 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు.
3. సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా నాగోల్‌లో BJYM నిర్వహించిన భారీ రక్తదాన శిబిరంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు పాల్గొన్నారు.
4. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో తెలంగాణ ఉద్యోగ సంఘాలు జరిపిన చర్చలు సత్ఫలితాలనిచ్చాయి. తెలంగాణ ప్రభుత్వం రెండు కరువు భత్యాల విడుదలకు అంగీకరించిందని ఉద్యోగ సంఘాలు ఈరోజు వెల్లడించాయి.
5. అల్పపీడనం కారణంగా తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

---------------------------

**KRISHNARAO**

అంతర్రాష్ట్ర నీటి సమస్యల పరిష్కారం కోసం మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందం కర్ణాటక ముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌తో సమావేశమైంది. ఎల్ నినో ప్రభావం, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో తీవ్ర నీటి ఎద్దడిని వివరించిన బృందం.. ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి జూరాలకు నీటిని విడుదల

చేయాలని కోరింది. దీనిపై సానుకూలంగా స్పందించిన శివకుమార్, తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**డెస్క్**

------------------------------

**ఎత్తిపోతల పథకం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మారేళ్లపాడులో సుమారు 610 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఎత్తిపోతల పథకాన్ని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు ప్రారంభించారు. ఈ పథకం ద్వారా తొలి విడతలో 4 వేల 300 ఎకరాలకు, దశలవారీగా 22 నుంచి 23 వేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు మంత్రులు తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సుమారు పది నియోజకవర్గాల్లో సాగునీటి విస్తరణకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

**మంత్రి - తుమ్మల నాగేశ్వరరావు**

మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..

**బైట్ - పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**పీటీసీ - భద్రాద్రి కొత్తగూడెం**

-------------------------------

**RAMCHANDAR RAO**

నాగోల్‌లో BJYM నిర్వహించిన భారీ రక్తదాన శిబిరాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు ప్రారంభించి, స్వయంగా రక్తదానం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా సేవలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యాప్తంగా 25 వేల మంది యువకులు రక్తదానం చేశారు. స్వార్థం లేని ప్రజాసేవే రాజకీయాల నిజమైన లక్ష్యమని పేర్కొన్న రామచందర్ రావు, యువత సమాజ సేవకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**పీటీసీ – హైదరాబాద్**

---------------------------------

**RAJENDAR**

నాగోల్‌లోని పిబిఆర్ కన్వెన్షన్‌లో BJYM నిర్వహించిన భారీ రక్తదాన శిబిరానికి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ హాజరయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిబద్ధతతో కూడిన పాలనను ప్రశంసించిన ఆయన.. విద్యుత్ కొరత, రైతుల కష్టాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో అరకొర వసతులపై రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.

**పీటీసీ - హైదరాబాద్**

-----------------------------

**RAMCHANDAR**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ, ఐదు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికలపై చర్చించేందుకు ముఖ్య నేతలు హాజరయ్యారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా, ఎన్నికల్లో విజయం సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో నేతలు, కార్యకర్తలు పూర్తి సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.

**డెస్క్**

-------------------------------

**APAC**

ఆన్-వింగ్ ఇంజిన్ సపోర్ట్ కోసం GAT సంస్థను అధీకృత APAC సర్వీస్ సెంటర్‌గా ఏర్పాటు చేస్తూ GMR ఏరో టెక్నిక్, స్టాండర్డ్ ఏరో ఒప్పందం కుదుర్చుకున్నాయి. గ్లోబల్ ఇంజిన్ పరిజ్ఞానం, స్థానిక మౌలిక సదుపాయాల కలయికతో ఏర్పడిన ఈ భాగస్వామ్యం.. విమానాల నిలిపివేత సమయాన్ని తగ్గించడానికి ప్రత్యేక నిర్వహణ సేవలను అందిస్తుంది. ఇది భారతదేశాన్ని ప్రధాన ఏవియేషన్ MRO హబ్‌గా తీర్చిదిద్దడానికి దోహదపడుతుంది.

**డెస్క్**

----------------------------

**SANJAY JAJU**

ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో జరిపిన సమావేశం అనంతరం తెలంగాణ ప్రభుత్వం రెండు కరువు భత్యాల విడుదలకు అంగీకరించిందని ఉద్యోగ సంఘాలు వెల్లడించాయి. పే రివిజన్ కమిషన్ (PRC) నివేదిక ఈ నెలాఖరు నాటికి వస్తుందని సీఎస్ పేర్కొన్నారు. ప్రభుత్వం 3.46 శాతం వద్ద ఒక డిఏ, 2.74 శాతం వద్ద మరో డిఏను ఆమోదించింది. నాలుగు నెలల్లో మూడో డిఏ ఇస్తామని హామీ ఇవ్వడంతో పాటు, సిపిఎస్ రద్దును పరిశీలించేందుకు కమిటీ ఏర్పాటుకు అంగీకరించింది.

**డెస్క్**

-----------------------------

**బీజేపీ**

భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులకు అధిష్ఠానం రాష్ట్రాల బాధ్యతలను అప్పగించింది. 28 రాష్ట్రాలు, 8 కేంద్ర పాలిత ప్రాంతాలకు కొత్తగా ఇన్‌ఛార్జిలను, కో-ఇన్‌ఛార్జిలను నియమించింది. ఏపీకి ఇన్‌ఛార్జిగా అరవింద్ భదౌరియా, తెలంగాణ ఇన్‌ఛార్జిగా సునీల్ భన్సల్‌ను నియమిస్తూ బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ నిర్ణయం తీసుకున్నారు. సునీల్ బన్సాల్ కు సహ ఇంఛార్జ్ లుగా పని చేసేందుకు అభయ్ పాటిల్, రేఖా శర్మలను నియమించారు. ఆ మేరకు ఈ రోజు ప్రకటన విడుదల చేశారు.

**డెస్క్**

----------------------------

**KAVITHA**

ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో జరిగిన అగ్నిప్రమాదాన్ని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా ఖండించారు. SNCU వార్డులో ఐదుగురు పసికందులు మృతి చెందడం ప్రమాదం కాదని, ప్రభుత్వ నిర్లక్ష్యమేనని ఆరోపించారు. తీవ్రమైన సిబ్బంది కొరత, మౌలిక వసతుల లేమిని విమర్శించిన ఆమె, తక్షణమే దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

డెస్క్

-----------------------------

**JOGULAMBA**

జోగులాంబ గద్వాల జిల్లా మానోపాడు మండలం లోని పల్లెపాడు గ్రామంలో చేపట్టిన అభివృధి పనులను రాష్ట్ర స్వచ భారత్ మిషన్ స్టేట్ డైరెక్టర్ సురేష్ బాబు, అదనపు కలెక్టర్ నరసింగారావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలసిరి కార్యక్రమం కింద తవ్విన గుంతలు, మరుగుదొడ్లు, నీటి కుంటలు పరిశీలించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు చేపట్టిన చర్యలను సమీక్షించారు.

**పీటీసీ – జోగులాంబ గద్వాల**

--------------------------------

**SURYAPET CLASSROOMS**

సూర్యాపేట జిల్లా తాటిపాముల పాఠశాల భవనాల్లో 7 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేశారు. తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, పాఠశాలల మౌలిక వసతుల పెంపుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

**పీటీసీ - నల్గొండ**

----------------------------------

**SRINIVAS**

అల్పపీడనం కారణంగా  తెలంగాణ వ్యాప్తంగా మరో రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. రెడ్ అలర్ట్ పరిధిలోని జిల్లా కలెక్టర్లకు అప్రమత్తంగా ఉండాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను పర్యవేక్షించాలని అవసరమైతే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని పేర్కొన్నారు. తక్షణ సహాయం కోసం 24 గంటలు కంట్రోల రూమ్ లు, టోల్ ఫ్రీ నెంబర్లు

అందుబాటులోకి తేవాలని అన్నారు. అదేవిధంగా పొంగిపోర్లుతున్న వాగులు, జలాశయాల వద్ద ప్రయాణాలు చేయవద్దని ప్రజలను కోరారు.

డెస్క్

-------------------------------------

**BANKS WORKING DAY**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) ఆమోదంతో సెప్టెంబర్ 27, ఆదివారం నాడు దేశవ్యాప్తంగా బ్యాంకులు సాధారణ రోజుల్లాగే పనిచేస్తాయని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది. వారాంతపు సెలవులు, సెప్టెంబర్ 28 నుండి ప్రారంభమయ్యే మూడు రోజుల దేశవ్యాప్త సమ్మె ప్రతిపాదన కారణంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండ ఈ నిర్ణయం తీసుకున్నామని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------------------

**HARISHRAO**

ఎల్నినో పేరు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను ఎండబెట్టి, కృష్ణా జలాలను ఆంధ్రాకు తరలిస్తుందని మాజీ మంత్రి హరీష్ రావు ఆరోపించారు. వ్యవసాయంలో తీవ్ర నీటి ఎద్దడిని నివారించేందుకు కల్వకుర్తి, దేవాదుల ప్రాజెక్టులను ఏ విధమైన అంతరాయం లేకుండా 24 గంటలు నడపాలని డిమాండ్ చేశారు.

**పీటీసీ – నాగర కర్నూల్**

------------------------------

**VANI SRI**

11వ జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో భాగంగా జనగామ జిల్లా కేంద్రంలోని యూపీహెచ్సీలో ఈరోజు నిర్వహించిన ఆయుష్ వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.వాణిశ్రీ ప్రారంభించారు. ఈ  వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆయుష్ వైద్యం, ఆరోగ్య పరిరక్షణ, ఆరోగ్యకర జీవనశైలి విధానాలపై అవగాహన కల్పించారు.

**పీటీసీ – జనగామ**

-------------------------------------------

**PONNAM**

రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయ ఇంజనీరింగ్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ వసతులను పరిశీలించిన ఆయన, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

**పీటీసీ - సిద్దిపేట**

-----------------------------------------------

**ELECTIONS**

ఎన్నికల ప్రక్రియలను మరింత మెరుగుపరచడానికి అంతర్గత సమీక్షలు, పరిపాలనాపరమైన చర్చలు సాధారణ చర్యలేనని భారత ఎన్నికల సంఘం పేర్కొంది. సమగ్రత, చట్టబద్ధత, పారదర్శకతకు కట్టుబడి ఉన్నామని తెలియజేస్తూ ఏకగ్రీవ నిర్ణయాలు, సైబర్ భద్రతా చర్యలు, పలు రాష్ట్రాల ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడం కమిషన్ తెచ్చిన సంస్కరణలను గురించి ప్రముఖంగా ప్రస్తావించింది.

**డెస్క్**

--------------------------------

**ఆయుర్వేద దినోత్సవం**

ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా ప్రగతి మిత్ర కమ్యూనిటీ హాల్‌లో ఆయుర్వేద మెగా శిబిరాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ప్రారంభించారు.

**పీటీసీ - వరంగల్**

-----------------------------------------

**PALVAI HARISH**

అక్టోబర్ 3న ప్రజా బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ లోని పటేల్ గార్డెన్స్ లో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బిజెపి శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు. 50కు పైగా కంపెనీలు రానున్నాయని, జిల్లాలో పది, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీతో పాటు బీటెక్ పూర్తి చేసిన నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కోరారు.

**పీటీసీ - ఆసిఫాబాద్**

-----------------------------------

**GADDAM**

వికారాబాద్‌లో ఏర్పాటు చేసిన సదరం వైకల్య నిర్ధారణ శిబిరాన్ని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభించారు. శారీరక వైకల్యం ప్రగతికి ఆటంకం కాదని స్పష్టం చేసిన ఆయన, అర్హులైన వారందరికీ సర్టిఫికెట్లు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

**పీటీసీ - వికారాబాద్**

----------------------------------

| ALL INDIA RADIO : HYDERABAD<br>REGIONAL NEWS BULLETIN 23rd SEP, 2026 | | |
|---|---|---|
| MSV:PJ | (Released at 15.36) | PAGE NO: 01 |

**WATER ISSUES:**A Telangana delegation led by Ministers Jupally Krishna Rao and Vakiti Srihari met Karnataka Deputy Chief Minister D.K. Shivakumar to address inter-state water issues. Highlighting the El Niño impact and severe water distress in the undivided Mahabubnagar district, the delegation requested water releases from Almatti and Narayanpur to Jurala. Shivakumar responded favorably, ordering officials to take immediate action.

. DESK

**RAMACHANDER/BLOOD DONATION:**BJP State President N. Ramchander Rao inaugurated and donated blood at a mega blood donation drive organized by BJYM in Nagole, Hyderabad. Part of the 'Seva Sankalp Abhiyaan' marking Prime Minister Narendra Modi's 25 years in public service, the campaign saw 25,000 youth across Telangana donate blood. Rao commended the initiative, stating that selfless public service is the true purpose of politics and encouraging youth to embrace community service.

PTC-HYDERABAD

**RAMACHANDER/ELECTIONS:**The Bharatiya Janata Party held a preparatory meeting at its Telangana state office under the leadership of State President N. Ramchander Rao. Key leaders gathered to discuss strategies and action plans for the upcoming Graduate MLC and five municipal corporation elections. Aiming to strengthen the party at the grassroots level, Rao directed leaders and workers to operate with close coordination across all constituencies to ensure electoral success. DESK

**GMR AERO TECHNIC**:GMR Aero Technic and StandardAero signed an agreement establishing GAT as an authorized APAC service center for on-wing engine support. Combining global engine expertise with local infrastructure, this partnership delivers specialized maintenance to reduce fleet downtime and supports India's growth as a major aviation MRO hub.
DESK

**KOMATIREDDY:**Minister Komatireddy Venkat Reddy attended an event on irrigation and El Niño at Visweswaraiya Engineers Bhavan in Khairatabad. He paid tributes to engineer Gurram Koti Reddy, presented memorial awards, highlighted engineers' vital role in drought management, and outlined road development plans. DESK

**KAVITHA:**Telangana Rakshana Sena chief Kalvakuntla Kavitha strongly condemned the fire accident at Adilabad RIMS, describing the deaths of five infants in the SNCU ward as government negligence rather than a mishap. She criticized the severe staff shortages and lacking infrastructure, urging immediate corrective action.

DESK

**PONNAM:**Transport and BC Welfare Minister Ponnam Prabhakar made a surprise visit to Shatavahana University Engineering College in Husnabad. He inspected hostel facilities and interacted with students to understand their issues. Directing officials to improve food quality, transport, and basic infrastructure immediately, he also promised laptops for top achievers and advised students to maintain academic focus and discipline. PTC-SIDDIPET



**GADDAM:**Telangana Legislative Assembly Speaker Gaddam Prasad Kumar inaugurated a Sadarem disability assessment camp in Vikarabad. Emphasizing that physical disability is not an obstacle to progress, he instructed officials to ensure all eligible individuals receive certificates and directed hospital staff to maintain high-quality healthcare and medicine supplies.

PTC-VIKARABAD

**RAJENDER/BLOOD DONATION:**Malkajgiri MP Eatala Rajender attended a mega blood donation drive organized by BJYM at PBR Convention in Nagole. He praised Prime Minister Narendra Modi's dedicated governance while criticizing the Revanth Reddy government over electricity shortages, farmer distress, and inadequate facilities in government hospitals.

Byte: Eetala Rajender, MP

HYDERABAD

**ELECTIONS**:The Election Commission of India reaffirmed its constitutional commitment to integrity, statutory compliance, and transparency. Addressing internal notes and administrative deliberations as standard practices to refine electoral processes, the Commission highlighted its unanimous decisions, cybersecurity measures, and successful conduct of multiple state elections and reforms.

.

DESK

**KT RAMARAO:**BRS Working President K.T. Rama Rao addressed the media at Telangana Bhavan, alleging that the power sector in the state has collapsed under Congress rule. He criticized the government for coal shortages, financial mismanagement, and low-quality supply affecting thermal power plants, which has led to severe power cuts. Announcing that six BRS teams will inspect major power plants across Telangana, Rama Rao demanded uninterrupted electricity for farmers and transparency regarding power generation.

.

DESK

**SURYAPET/ADDITIONAL CALSSROOMS:**Irrigation Minister Nalamada Uttam Kumar Reddy and Bhongir MP Chamala Kiran Kumar Reddy laid the foundation stone for additional classrooms at Tatipamula school buildings in Suryapet district, worth 7 crore rupees. Chaired by Tungaturthi MLA Mandula Samelu, the leaders emphasized government commitment to boosting school infrastructure. They also inspected the ongoing double-line road bridge and check dam construction over the Yashwanthapur stream, directing officials to ensure high quality and timely completion.

DESK / Concerned PTC

**BANKS TO FUNCTION NORMALLY ON SUNDAY, SEPTEMBER 27:** The Union Finance Ministry announced that banks across India will function normally on Sunday, September 27, with RBI approval. This decision aims to mitigate public inconvenience caused by regular weekend holidays and a proposed three-day nationwide strike starting September 28.

NSD



**MALLU RAVI:**Nagarkurnool MP Mallu Ravi criticized BRS Working President K.T. Rama Rao for politicizing the power crisis, attributing the electricity shortages to a nationwide drought caused by El Niño, which severely impacted hydel power generation. He stated that power cannot be procured anywhere due to national supply constraints, condemning opposition attempts to blame the Congress

government for natural conditions and expressing confidence that citizens understand the true situation.

DESK

**SRINIVAS:**The Meteorological Department warned of heavy to very heavy rainfall across Telangana for two days due to a low-pressure area. Minister Ponguleti Srinivasa Reddy directed collectors of red-alert districts to stay vigilant, monitor low-lying areas, and evacuate residents if necessary. He instructed establishing 24/7 control rooms and toll-free numbers for immediate assistance, while urging citizens to avoid unnecessary travel near overflowing streams and water bodies.

DESK

**SANJAY:**Employee associations revealed that the Telangana government agreed to release two Dearness Allowances following a meeting with Chief Secretary Sanjay Jaju. The CS indicated that the Pay Revision Commission report is expected by the month's end. The government approved one DA at 3.46% and another at 2.74%, promised the third within four months, and agreed to form a committee to study CPS cancellation.

DESK

**COLLECTOR NARSINGA RAO:**SBM State Director Suresh Babu and Additional Collector Narasinga Rao inspected development works in Pallepadu village, Jogulamba Gadwal district. They reviewed under-groundwater recharge structures under the Jalasiri initiative, assessed drinking water measures, urged proper sanitation, and directed officials to construct toilets for households lacking them.

PTC-JOGULAMBA GADWAL

**THUMMALA:**Ministers Tummala Nageswara Rao and Ponguleti Srinivasa Reddy inaugurated the Marellapadu lift irrigation scheme in Bhadradri Kothagudem. Constructed at an estimated cost of 610 crore rupees, the project releases Godavari water to provide irrigation to 4,300 acres initially and up to 23,000 acres in phases.

Bytes: Tummala Nageswara Rao, Ponguleti Srinivasa Reddy

PTC-BHADRADRI KOTHAGUDEM

**SRINIVAS:**Rural Development Joint Commissioner Srinivas urged farmers and laborers to utilize the central government's VBGRAM scheme during a Gram Sabha in Thangallapalli, Rajanna Sircilla district. Highlighting that each village receives 50 lakh to one crore rupees annually under the initiative, he explained that funds support 375 development works, including CC roads, farm ponds, and well digging.

PTC-RAJANNA SIRCILLA

**VANI SREE:**An Ayush medical camp was organized at the UPHC in Jangaon district headquarters as part of the 11th National Ayurveda Day celebrations. District Medical and Health Officer Dr. Vani Sree inaugurated the camp, where 520 patients received medical check-ups and health guidance.

PTC-JANGAON

**ANGANWADI:**Irrigation Minister Nalamada Uttam Kumar Reddy and Tungaturthi MLA Mandula Samelu initiated educational and infrastructure projects worth crores in Tatipamula, Suryapet. These include school improvements, Anganwadi centre sanctions, and the Yashwanthapur check dam-cum-bridge inspection to boost rural development and water security.

PTC-NALGONDA

**HARISH RAO**:BRS leader Harish Rao criticized the Congress government for mismanagement of Krishna waters, accusing Chief Minister Revanth Reddy of diverting supplies to Andhra Pradesh. He demanded uninterrupted operation of the Kalwakurthy and Devadula lift irrigation schemes to prevent severe agricultural water shortages.

PTC-NAGAR KURNOOL

**PALVI HARISH :**Sirpur BJP MLA Dr. Palvai Harish Babu announced that a mega job mela will be held on October 3 at Patel Gardens in Kagaznagar, Asifabad district. Organized by Praja Bandhu Foundation, the event features over 50 companies and targets unemployed local youth.

PTC-ASIFABAD

**COLLECTOR CHAHAT BAJPAI:** Hanumakonda District Collector Chahat Bajpai inaugurated an Ayurveda mega camp at Pragathi Mitra Community Hall to mark World Ayurveda Day. Highlighting Ayurveda as the world's oldest medical system, she noted its proven importance during COVID-19 as 312 patients received free check-ups and medicines.

PTC-HANUMAKONDA

**COLLECTOR ADARSH:**Wanaparthy District Collector Adarsh Surabhi urged farmers to adopt technology and modern agricultural techniques to adapt to changing weather conditions and maximize profits. Speaking at the Kisan Mela 2026 organized by ATMA in Wanaparthy, he inspected stalls displaying seeds, solar fencing, and equipment, encouraging farmers to explore alternative crops and attend weekly sessions with agricultural scientists.

PTC-WANAPARTHY

HEAD LINES

Karnataka agrees to release water to Telangana's Jurala project for ten days following high-level bilateral talks with Chief Minister D.K. Shivakumar.

Ministers Tummala Nageswara Rao and Ponguleti Srinivasa Reddy inaugurated the Marellapadu lift irrigation scheme constructed at 610 crore rupees in Bhadradri Kothagudem.

BJP State President N. Ramchander Rao inaugurated a mega blood donation drive organized by BJYM in Nagole as part of the Seva Sankalp Abhiyaan.

Telangana government agreed to release two Dearness Allowances for employees following key discussions with Chief Secretary Sanjay Jaju.

The Meteorological Department warned of heavy rainfall across Telangana while Minister Ponguleti Srinivasa Reddy directed district collectors to remain vigilant.

**ORDERS:-**

WATER ISSUES-THUMMALA-RAMACHANDER/BLOOD DONATION-KOMATI REDDY - RAMACHANDER/ELECTIONS- GMR AERO TECHNIC- RAJENDER/BLOOD DONATION -KAVITHA- MALLU RAVI

**BREAK**

SAJAY-SRINIVAS-SRINIVAS-COLLECTOR ADARDH- KT RAMA RAO- ELECTIONS- SURYAPET- BANKS TO FUNCTION NORMALLY ON SUNDAY, SEPTEMBER 27- ANGANWADI- PALVI HARISH- COLLECTOR CHAHAT BAJPAI- VANI SREE- COLLECTOR NARSINGA RAO-PONNAM-GMR AERO TECHNIC